# లండన్‌లో ఘనంగా 'కవిరాజు' జయంతి



లండన్: ప్రముఖ హేతువాద రచయిత, సంఘ సంస్కర్త, కవిరాజు త్రిపురనేని రామస్వామి 125వ జయంతి ఉత్సవాలను తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 'తాల్' సాంస్కృతిక కేంద్రంలో మే 28, 2011న జరిగిన ఈ వేడుకలకు పద్మశ్రీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, డాక్టర్ వెలగపూడి బాపూజీ రావు ముఖ్య అతిథులుగా హాజర్యారు. ఈ కార్యక్రమానికి 'తాల్' పూర్వ ఛైర్మన్ రామానాయుడు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా బాపూజీ రావు, కవిరాజు జీవితకాల విశేషాలను వివరించారు. అలాగే యార్లగడ్డ, కవిరాజు యొక్క హేతువాద ఉద్యమం గురించి వివరించారు. కులం, మతాన్ని త్యజించి సమాజంలో జంతు బలి నిషేధాన్ని అమలు పరచాలని, ఆడవారికి సమాన హక్కులు కల్పించాలని చేపట్టిన ఉద్యమం, కవిరాజు గారి హేతువాద ఉద్యమ నేపథ్యాన్ని ప్రస్తుత పరిస్థితులకు ఏ విధంగా అన్వయించుకోవాలో యార్లగడ్డ సోదాహరణంగా సభికులకు వివరించారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని, మాధుర్యాన్ని వివరించి దాన్ని మనం భావి తరాలకు అందించి కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగు భాష గొప్పతనాన్ని మరియు దాన్ని భావితరాలకు అందించవలసిన బాధ్యతలను 'తాల్' ట్రస్టీ కందుకూరి సూర్య, సాంస్కృతిక కార్యదర్శి మ్యాకల రాజారెడ్డిలు వివరిస్తూ... లండన్‌లో నివసిస్తున్న తెలుగువారు తమ పిల్లలకు మాతృభాష నేర్పించవలసిందిగా కోరారు. 'తాల్' కార్యవర్గం హాజరైనవారికి ధన్యవాదాలు తెలియజేయడంతో కార్యక్రమం ముగిసింది.




**More Headlines**

- హ్యూస్టన్‌లో ప్రవాసుల నిరాహార దీక్షలు
- 'స్పెల్లింగ్ బీ కాంటెస్ట్'లో ప్రవాస కేతనం
- 4న పిట్స్ బర్గ్ ఆలయ నిధుల సేకరణ
- జులై 1 నుండి అమెరికాలో "తానా" సంబరాలు
- ఆసీస్ విద్యపై విదేశీ యువత అనాసక్తి
- సింగపూర్ సందర్శనలో భారతీయులు టాప్
- భారత్‌కు ఉద్యోగాలు ఔట్‌సోర్స్
- నాకు సాటిలేరు: వీఎస్ నైపాల్
- ఆస్ట్రేలియాలో గురుద్వారపై దాడి
- టోర్నడోల బీభత్సం... నలుగురి మృతి
- రజనీకాంత్ చికిత్సలో స్వల్ప మార్పులు
- ప్రవాస వైద్యునిపై దాడికేసు షురూ...
- 4 న డాలస్ లో సంగీత విభావరి
- షికాగోలో రామాలయ రజతోత్సవాలు
- డాలస్‌లో గజ్వేల్ ఎమ్మెల్యేకి సన్మానం
- 'మగధీర'తో ముచ్చట్లాడే మహదావకాశం
- కువైట్‌లో కోడూరు వాసి మృతి
- దుబాయ్‌లో అనుమానాస్పద మృతి
- సర్పంచ్‌గా ఎన్నికైన ఎన్నారై
- 'గ్లోబల్ యంగ్ లీడర్స్'కు తెలుగు విద్యార్థి

1 2 3 4 5